RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను


తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి204 పేజీలు 04 శనివారం10 జనవరి 2026





# 'మీ భూమి మీ హక్కు'

మన సాక్షి గొంతుక డెస్క్ మీ భూమి-మీ హక్కు.. ఇదీ రైతులకు, భూ యజమానులకు ప్రభుత్వం ఇచ్చే భరోసా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రైతులకు వివాదాల్లేని క్లీన్ డాక్యుమెంట్లు ఇచ్చే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని.దిశగానే భూముల రీ-సర్వే చేపడుతున్నామని సీఎం వెల్లడించారు. మండపేట నియోజకవర్గం, రాయవరంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శుక్రవారం హాజరయ్యారు. ప్రస్తుతం వాటిని పంపిణీ చేస్తున్నట్టు రైతులతో సీఎం చెప్పారు. రైతులు, భూ యజమానులకు తప్పుల్లేని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసేలా అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. అనంతరం మీ భూమి- మీ హక్కు ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..."పూర్వీకుల నుంచి సంక్రమించిన, స్వార్జితమైన భూమితో రైతులకు ఓ అనుబంధం ఉంది. కరోనా సమయంలో అంతా సెలవు తీసుకున్నారు. కానీ అందరికీ అన్నం పెట్టే రైతన్నకు సెలవే లేదు. అలాంటి రైతులకు చెందిన భూ పత్రాల విషయంలో గత పాలకులు పాస్ పుస్తకాల జారీకి సంబంధించి అక్రమాలు చేశారు.



## అడుగుపెడితే కాల్చిపడేస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై డెన్మార్ తీవ్రంగా స్పందించింది. ఆ దీవిలో అడుగుపెడితే కాల్చిపడేస్తామని అమెరికాకు డెన్మార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. గ్రీన్‌లాండ్ జోలికి వస్తే చూస్తూ ఉరుకోబోమని డెన్మార్క్ రక్షణ మంత్రిత్వ శాఖ హెచ్చరికలు చేసింది.ఒకవేళ గ్రీన్‌లాండ్‌లోకి అమెరికా చొరబడితే సైన్యం ముందు కాల్పులు జరిపి తర్వాత ప్రశ్నలు అడగాలి.. 1952 సైనిక నిబంధన ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురు చూడకుండానే చొరబాటుదారులపై దాడి చేయొచ్చు.

## కొత్త పథకాలు ప్రారంభం



మన సాక్షి గొంతుక డెస్క్ రైతులుకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకంను తిరిగి ప్రారంభించింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రారంభించారు.

# వివాదాలు వద్దు... పరిష్కారం కావాలి

మన సాక్షి గొంతుక డెస్క్ నీళ్లు తీసుకురావడమే తనకు ఎప్పటికీ ప్రధాన లక్ష్యంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర నీటి వివాదాల విషయంలో రాజకీయ ప్రయోజనాలను తానెప్పుడూ చూడలేదని, తాను ఎప్పటికీ చూడనని అన్నారు.వివాదం కావాలా? పరిష్కారం కావాలా? అని అడిగితే పరిష్కారం కావాలని కోరుకుంటా అన్నారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నానని రేవంత్ అన్నారు.మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందాం..ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా..కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వ నిధులు రావడంలేదు.. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది అన్నారు.మేం వివాదం కోరుకోవడంలేదు.. పరిష్కారం కోరుకుంటున్నాం. రాజకీయ ప్రయోజనాలు కాదు ప్రజల ప్రయోజనాల కోసం, రైతుల ప్రయోజనాల కోసం ఆలోచిస్తున్నాం అని రేవంత్ అన్నారు.



# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను అరికట్టాలి.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** జనవరి 9 హైదరాబాద్ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడిని ఖండించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు అన్నారు.శుక్రవారం నాడు ఆయన సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన షేక్ హసీనా ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేశారు. హసీనా దేశం విడిచి పారిపోయే పరిస్థితి నెలకొన్నదనితాత్కాలిక ప్రభుత్వం యూనిస్ నాయకత్వంలో ఏర్పాటయిందని. శాంతియుత వాతావరణం నెలకొంటదని అందరూ అనుకున్నారు. కానీ కొన్ని మతశక్తుల ప్రమేయం మూలంగా నిరంతర మతవిద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ ప్రత్యర్థులపై ,పత్రికా కార్యాలయాలపై యా దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారనిబంగ్లాదేశ్ మైనారిటీ సమూహాల అయినా హిందూ ,సిక్కు, బౌద్ధుల పైనదాడులు జరుగుతున్నాయని కొన్ని మత సంస్థలు ఒక ప్రణాళిక బద్ధంగా ఈ దాడులను జరిపి రాజకీయాల ప్రయోజనాలు పొందాలనుకుంటున్నాయని. భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ విషయంలో మితిమీరిన రాజకీయ జోక్యం మూలంగా సంఘటనలు మరింతగా ఎక్కువగా జరుగుతున్నాయని.ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ లో ఎన్నికలు మరొకవైపు భారత దేశంలో పశ్చిమ బెంగాల్లో ఎన్నికలు ఈ నేపథ్యంలో ఇక్కడ బిజెపి అక్కడ మత రాజకీయాలు చేస్తున్న సంస్థలు రెండు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఇటువంటి సంఘటనలకు కారణమవుతున్నాయనితక్షణమే సంకుచిత రాజకీయాలు విడనాడి మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి అక్కడున్న హిందువులకు రక్షణ కల్పించాలంటే ఆదేశ హై కమిషనర్ మరియు పాలకులతోని మాట్లాడి దాడులను ఆపాల్సిన అవసరము ఉన్నది. మైనార్టీ వర్గాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కమిటీ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వేళ చైనా మాంజా వాడితే కఠిన చర్యలు...మందమర్రి ఎస్.ఐ. రాజశేఖర్ హెచ్చరిక



**మన సాక్షి గొంతుక న్యూస్ మందమర్రి** :సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగురవేసే ఉత్సాహంలో ప్రజలు, ముఖ్యంగా యువత తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేయవద్దని మంచిర్యాల జిల్లా మందమర్రి ఎస్.ఐ. రాజశేఖర్ సూచించారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. నిషేధిత చైనా మాంజా (నైలాన్/సింథటిక్ దారం) వాడకంపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. చైనా మాంజా గొంతుకు తగిలితే కోసుకుపోయే ప్రమాదం ఉందని, గతంలో ఇలాంటి ఎన్నో విషాద ఘటనలు జరిగాయని ఆయన గుర్తుచేశారు. పర్యావరణానికి మేలు చేసే పక్షులు ఈ దారానికి చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని ఫ్యాన్సీ మరియు జనరల్ స్టోర్లలో నిషేధిత మాంజా విక్రయిస్తే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.. పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు వారు ఏ రకమైన దారం వాడుతున్నారో తల్లిదండ్రులు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. మిలన్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నగర కార్పొరేషన్ ఎన్నికలపై మహిళా కాంగ్రెస్ సమీక్ష



**మన సాక్షి గొంతుక/కరీంనగర్ ప్రతినిధి**రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సన్నాహకాలు, పార్టీ బలోపేతంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ హాజరయ్యారు. మహిళా కాంగ్రెస్ శ్రేణులు ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా రజిత రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మహిళా నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, అర్హత, నిబద్ధత ఉన్న మహిళలకు అవకాశాలు కల్పించాలని ఆమె పార్టీ నాయకత్వాన్ని కోరారు.ఎన్నికల్లో విజయం సాధించాలంటే బూత్ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని రజిత రెడ్డి సూచించారు. మహిళల శక్తిని సమర్థంగా వినియోగిస్తే కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభిస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి డివిజన్‌లో పటిష్టమైన కార్యాచరణ చేపట్టి ప్రజల్లో పార్టీ విశ్వసనీయతను పెంచాలని సూచించారు. సమిష్టి కృషితో కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.సమావేశంలో డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తమ పరిధిలోని రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, ఎన్నికల వ్యూహాలపై అభిప్రాయాలు వెల్లడించారు.



# వరద బాధితులకు తక్షణమే ఆర్థిక సాయం అందజేయాలి

మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగీ నాగేందర్):ఎం సి పి ఐ యు కరిమాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 32వ డివిజన్ ఎస్ ఆర్ ఆర్ తోటలో ప్రజల స్థానిక సంస్థలపై ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరీమాబాద్ ఏరియా కార్యదర్శి ఐతం నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ..... 32 వ డివిజన్లో సర్వే ద్వారా అనేక సమస్యలు లోకి వచ్చాయన్నారు ఇండ్లలో కిరాయిలకుంటూ ఇండ్ల కిరాయిలు కట్టలేక పెన్షన్స్ లేక మోంథా తుఫాన్ వల్ల ఇళ్లల్లోకి నీళ్లు వచ్చి బియ్యం ఉప్పులు పప్పులు సామాన్లు కొట్టుకపోయి ఇబ్బందులకు గురి అయినామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు సర్వే చేసి మీకు 15 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు కానీ ఇప్పటివరకు మా అకౌంట్లో డబ్బులు పడలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వము ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పెన్షన్ లేని వారికి పెన్షన్ ఇస్తామని రేషన్ కార్డులు ఇస్తామని వాగ్దానం చేశారు ఈ కార్యక్రమంలోఎగ్గని మల్లికార్జున్,ముక్కెర రామస్వామి మాలి సత్యనారాయణ,చిప్ప సుశీల బాబురావు,సుదర్శన్,స్వప్న రజిత,రాజేశ్వరి,చంద్రకళ బేగం,వీరాచారి తదితరులు పాల్గొన్నారు.



# గురువన్నపేటలో ముగ్గుల పోటీలు

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** కొమురవెల్లి మండలంలోని గురువన్నపేటలో శుక్రవారం రోజు సర్పంచ్ బుడిగె జహంగీర్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలతో పాటు పాఠశాల విద్యార్థులు ముగ్గుల పోటీలో పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి తో పాటు కన్సలైటెంట్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జహంగీర్ గౌడ్ మాట్లాడుతూ పోటీల్లో పాల్గొనడమే విజయం అని పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పరి సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, రమేష్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## ప్రజల నీళ్ల కష్టాలను తీర్చిన మాజీ కౌన్సిలర్ బిసోళ్ళ సంధ్యారాణి అశోక్ కుమార్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)**:ప్రజల సంక్షేమమే లక్ష్యంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో పాడైపోయిన బోర్ కు తాజా మాజీ కౌన్సిలర్ బిసోళ్ల సంధ్యారాణి అశోక్ కుమార్ శుక్రవారం మరమత్తు పనులకు కొబ్బరికాయ కొట్టి పునః ప్రారంభించారు. వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మధు, శ్రీనివాస్, పూర్ణచందర్, భూపాల్, రాము, కాశీరాం, నర్సింలు, చంద్రం, నటరాజ్ పాల్గొన్నారు.

# ఎక్స్‌లెంట్‌లో సంక్రాంతి సంబురాలు...

## ఆకట్టుకున్న విద్యార్థుల వస్త్రధారణ వేషధారణలు.

## పాఠశాలలో ప్రత్యేకంగా గ్రామీణ వాతావరణం



**మన సాక్షి గొంతుకజనవరి 9..పినపాక ప్రతినిధి.**అశ్వాపురం మండలం..ఎక్స్ లెంట్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు అంబరాన్ని అంటాయి..సంప్రదాయ సంస్కృతి ప్రతిబింబించేలా వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణం పండుగ కళతో కళకళలాడింది.హరిదాసుల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.గంగిరెద్దు వేషాల్లో చిన్నారులు అలరించారు.సంప్రదాయ పాటలు, నృత్యాలతో సందడి నెలకొంది.సంక్రాంతి ప్రాముఖ్యతను వివరించే కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను వివరించారు.విద్యార్థుల ఉత్సాహం ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి వివరిస్తూ పెద్దల నుంచి సాంప్రదాయంగా వస్తున్న ఈ పండుగలను ప్రత్యేకంగా జరుపుకోవాలని,పూర్వ వైభవాలను తలపించేలా పండుగలను చేసుకోవాలని, రైతుల పంట దిగుబడులు వచ్చి వారి కుటుంబాలలో పండుగను ఆనందంగా గడుపుకునే సంవత్సరం అని అన్నారు.అనంతరం విద్యార్థినిలు వేసిన ముగ్గులను ఉపాధ్యాయ బృందం వీక్షించి వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో వేడుకలను పర్యవేక్షించారు.తల్లిదండ్రులు కార్యక్రమాలను ఆసక్తిగా వీక్షించారు.సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థులు మెరిశారు.పండుగ వాతావరణం అందరినీ ఆనందంలో ముంచెత్తింది.సాంస్కృతిక విలువలను విద్యార్థులకు చేరువ చేశారు.సంక్రాంతి సంబురాలు కనీ విని ఎరుగని రీతిలో జరిగాయి.పాటలు కోడిపందాలు నిర్వహించే తీరు,డప్పుల మేళంతో, వాతావరణం మార్మోగింది.సాంప్రదాయానికి ప్రతీకగా కార్యక్రమం నిలిచింది.విద్యార్థుల్లో సాంస్కృతిక చైతన్యం పెరిగింది.మొత్తానికి ఎక్స్‌లెంట్‌లో నిర్వహించిన సంక్రాంతి వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వం నిషేధించిన "చైనా మాంజా" ను అమ్మితే

# కఠిన చర్యలు...

## మందమర్రి సీఐ..శశిధర్

**మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణపూర్ :** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని బి-జోన్ సెంటర్ మరియు రాజీవ్ చౌక్ లో గల దుకాణ యజమానులతో సి ఐ శశిధర్ రెడ్డి మాట్లాడి "చైనా మాంజా దారంను" ప్రభుత్వం నిషేధించినదని, గతంలో పంతాగులు ఎగిరేసే సమయంలో "చైనా మాంజా దారం" వాడటం వలన చాలామంది ప్రజలు,పక్షులు మరియు వాహనదారులు గాయాలపాలైనరని కొంతమంది ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారనీ, కావున రాబోవు సంక్రాంతి పండగ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణశీలోనీ దుకాణ యజమానులు ఎట్టి పరిస్థితుల్లో కూడ "చైనా మాంజా దారం" అమ్మవద్దని హెచ్చరించారు.అదేవిధంగా పట్టణంలోనీ యువకులు, పిల్లలు పంతాగులు ఎగిరేసే సమయంలో ఎవరు కూడా "చైనా మాంజా దారం" వాడకూడదని, పండగను ప్రశాంతంగా, సుఖసంతోషాల మధ్యలో భద్రంగా జరుపుకువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ తో పాటుగా రామకృష్ణాపూర్ ఎస్సై. భూమేష్, హెడ్ కానిస్టేబుల్ జంగు పట్టణశీ లోని పలు దుకాణ యజమానులు, యువకులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులను విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మితే వారిపైనే పడుతుంది

## ఇది గుర్తుంచు కోవాలి సిపిఎం నాయకులు విమర్శ




**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (10 జనవరి 2026):** సిద్దిపేట జిల్లాలోని చేర్యాలలోని న్యూహాస్పిటల్ యజమాని సిపిఎం పార్టీ పైన ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పైన చేసిన తప్పుడు ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. కొమురవెల్లి పార్టీ కార్యాలయంలో శుక్రవారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి గత 40 సంవత్సరాల నుండి చేర్యాల ప్రాంతంలో ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ చేర్యాలలో అన్ని హాస్పిటల్ లో సహకరిస్తూ డాక్టర్లతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉన్నారు. కానీ నిన్నహాస్పిటల్ యజమాని మల్లారెడ్డి పార్టీ చెందా ఆ దుగుతే తాను కేసు పెట్టానని తప్పుడు ఆరోపణ చేశాడు తనపైన ఎస్సీ ఎస్టీ కేసు పెట్టిచ్చాడని అన్నారు. ఇది పచ్చి అబద్ధం తన హాస్పిటల్ కు పనిచేసిన దళిత కార్మికులకు డబ్బులు ఎగ్గొట్టిన ఘనత ఆయనకె దక్కుతుందని ఆయన అన్నారు డబ్బులు ఎగ్గొడితే అడిగినందుకు వారు నీ తిడితే వారు కేసులు పెట్టారని అది మర్చిపోయావా అని ఆయన ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా నీ పద్ధతి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు మల్లారెడ్డి గతంలో పనిచేసిన జ్ఞానేశ్వర్ తో గాని ఐలయ్య తో గాని చేర్యాలలో పనిచేసిన ప్రతి డాక్టర్ తో సత్సంబంధాలు ఉన్నాయని చేర్యాలలో ఉన్న హాస్పిటల్ లో ఏ ఒక్కరితో గాని గొడవలు లేవని ఆయన అన్నారు నీవు డాక్టర్ గా కాకుండా ఒక రాజకీయ నాయకునిగా వ్యవహరిస్తున్నావని రాజకీయ నాయకులు ఉండాలంటే హాస్పిటల్ మానుకొని ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తాడూరు రవీందర్ మాట్లాడుతూ గతంలో నేను రెండు సంవత్సరాల క్రితం నీ హాస్పిటల్ లో నా గ్రామ సిబ్బందిని హాస్పిటల్ తీసుకొస్తే 2 1/2 గంటల ఉంచుకొని సుమారు 7000 రూపాయలు బిల్లు వేసి మళ్లీ నాతో కాదు అని హైదరాబాద్ కు రిఫేర్ చేయలేదా మీ తప్పుడు పద్ధతులు నేను గమనించి మా సిబ్బందిని సిద్దిపేట హాస్పిటల్కు తీసుకుపోయి బాగు చేయించుకున్న పరిస్థితి ఉంది ఇదేకాక నీవు రెంటుకున్న హాస్పిటల్ లో చిన్న పిల్లలకు సంబంధించిన రాత్రి 12 దాటిన తర్వాత డైపర్స్ 200 రూపాయలు వసూలు చేసిన పరిస్థితి నీది బిల్లు అడిగితే లేవు అని వాపస్ పంపించిన పరిస్థితినీఇలా నీపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి చేర్యాల మండల కేంద్రంలో సిపిఎం మల్లారెడ్డి 40 సంవత్సరాలు ప్రజా పోరాటాలు నిర్వహించే ఎన్నో సమస్యలు పరిష్కారం చేసి ప్రతి హాస్పిటల్ లో మంచి సంబంధాలతో ఉన్న పరిస్థితి ఇప్పటికైనా మల్లారెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఎక్స్ డిఎఫ్సిఎస్ డైరెక్టర్ తేలు ఇస్తారీ సిపిఎం మండల నాయకులు మాట్లాడుతూ గత కొద్ది నెలల నుండి నన్ను పేషెంట్లను పంపించాలని వత్తులు చేసిన పరిస్థితి ఉంది కాబట్టి ఇది దృష్టిలో పెట్టుకొని ఆర్ఎంపి డాక్టర్లను కొంత మందిని లొంగదీసుకుని ఇతడిపై పబ్లిక్ ఏదైనా ఫిర్యాదు చేయించి ఇక్కడ ఇబ్బంది పెట్టి హాస్పిటల్కు రావాలని ఫోన్ ద్వారా హుకుం జారీ చేసినట్టుగా నరసింహతో మాట్లాడింది నిజం నీ తప్పులు పెట్టుకొని కొంతమంది తో మళ్ళీ మళ్ళీ ఫోన్లు చేసి హాస్పిటల్కు రావాల్సిందే సెటిల్మెంట్ మాట్లాడుకోవాలి అని చెప్పింది వాస్తవమే కదా నీ ఒక పొలిటికల్ పార్టీలో పని చేస్తూ డాక్టర్లు చైర్మన్ మీరు ఇంజక్షన్, టాబ్లెట్స్ ఇవ్వద్దు మీరు ఎలాంటి సిరప్స్ ఇవ్వద్దు మీపై కేసులు పెట్టిస్తా డిఎంహెచ్ఓ తో నేను మాట్లాడా మీ హాస్పిటల్స్ సీజైతాయి అని ఆర్డర్ వచ్చింది కూడా కంప్లైంట్ చేశాడు నేను ఇతరులతో నేను కూడా మాట్లాడా అని తప్పుడు పద్ధతిలో మాట్లాడిన పరిస్థితి ఉంది సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పై తప్పుడు మాటలు మాట్లాడిన నీకు చిత్తశుద్ధి ఉంటే నీవు నీ ఫోన్ నెంబర్తో గ్రూపులు ఉన్నది వాస్తవం కాదా నీవు మాట్లాడేది నిజం కాదా ఇప్పటికైనా మా పార్టీపై ఆరోపణలు చేస్తే ఖబర్దార్ మీరు సేవ చేయాలనుకుంటే మీ రాజకీయరంగుతో డాక్టర్లను ఇబ్బంది పెడితే మీపై ప్రజలను చైతన్యం చేసి ఆర్ఎంపీ డాక్టర్లను చైతన్యం చేసి మీ హాస్పిటల్ పై పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు అత్తిని శారద, కర్రోళ్ల ఎల్లయ్య, తదితరులు కలిసి విలేకరులతో మాట్లాడారు.

# పాల్వాయి గ్రామ సభలో రసాభాస,

## భవన స్థలంపై సభ్యుల మధ్య వివాదం





**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామ పంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం శుక్రవారం రోజున ఉద్రిక్తంగా మారింది. మహిళా స్వయం సహాయక సంఘాల భవన నిర్మాణ స్థలం విషయంలో సభ్యుల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సమావేశంలో వాగ్వాదం చోటుచేసుకుంది.భవనాన్ని గ్రామ పంచాయతీ ఆవరణలోనే నిర్మించాలని కొందరు ప్రతిపాదించగా, బీఆర్ఎస్ వార్డు సభ్యులు గట్టుపల్లి శాలిని కరుణాకర్ రెడ్డి, కొండ్రపల్లి గిరిబాబు, నల్ల రేణుక నందుబాబు, కుంటిగొర్ల లింగయ్య దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామంలోని గుడిపల్లి చౌరస్తా, మాదిగ బాయి, ఎర్ర గోరీల వద్ద భూముల విక్రయం కోసం చేసిన లే అవుట్లలో ప్రభుత్వానికి కేటాయించిన బహిరంగ స్థలాల్లోనే ఈ భవనాన్ని నిర్మించాలని వారు పట్టుబట్టారు. ఆయా ప్రదేశాల్లో ప్రభుత్వ వాటా స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలపాలని వారు నిలదీశారు.అయితే, దీనిపై సరైన సమాధానం ఇవ్వకుండా "మేము అనుకున్న చోటే కడతాము, అంగీకారం ఉంటే సంతకాలు చేయండి లేదంటే వెళ్ళిపోండి" అని ఇతర సభ్యులు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఈ ఏకపక్ష ధోరణిని నిరసిస్తూ బీఆర్ఎస్ వార్డు సభ్యులు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చారు. గ్రామ సంపద అయిన ప్రభుత్వ స్థలాల వివరాలను దాచడం వెనుక ఉన్న ఆంతర్యాన్ని ప్రజలు గమనించాలని వారు కోరారు

# లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో సంక్రాతి వేడుకలు







**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**శుక్రవారం గుర్రంపోడ్ లోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో సంక్రాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి భోగి మంటలు వేశారు. బాలికలు వివిధ రంగు రంగుల రంగవల్లు లతో పాఠశాల ఆవరణంలో సందడి చేశారు. వివిధ సంక్రాంతి నృత్యాలతో సందడి చేశారు. కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ డైరెక్టర్ రొండి వెంకన్న మాట్లాడుతూ సంక్రాంతి ప్రత్యేకంగా రైతుల పండుగ మరియు పల్లెల పండుగ అని అన్నారు.ఈ పండుగ 3 రోజులు భోగి, మకర సంక్రాతి, కనుమ పండుగ జరుపుకోవడం విశేషం. ప్రజలందరికీ సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్, డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జ్ ఉపాధ్యాయులు కడారి స్వామి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, ఇరిగి సుధాకర్, బుషిపాక నరేష్, చంద్రకళ, రమాదేవి, జిని, హసీనా, దివ్య, జ్యోతి, అఖిల, రేణుక, నవీన్, విద్యారర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి సమావేశంలో

# పాల్గొన్న- సర్పంచ్ అంగోత్ రవినాయక్

**రామగుండం పట్టణం మన సాక్షి గొంతుక** అంతర్గాశీ మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ అంగోత్ రావినాయక్ పాల్గొనడంజరిగింది .అనంతరం సర్పంచ్ రవినాయక్ చేతుల మీదుగా పౌష్టిక ఆహారం ,కోడిగుడ్లను పిల్లల తల్లులకు, గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేశారు.వారికి ఇంటి వద్ద అదనపు ఆహార ఇవ్వాలని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ అంగోత్ రవినాయక్ ,ఉపసర్పంచ్ ఉష, వార్డు సభ్యు లను అంగన్వాడి టీచర్ గర్మిళ్ల కృష్ణవేణి, ఆయలు సన్మానించారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ అంగోత్ రవినాయక్, ఉప సర్పంచ్ ఉష,వార్డు సభ్యులు బాణాల శ్రీకాంత్, మాడ అనిల్ రెడ్డి, రజిత, అనూష, జయంతి, పంచాయతీ అంకం రవి, అంగన్వాడీ టీచర్ గర్మిళ్ల కృష్ణవేణి,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం పుష్ప,, సి ఏ శ్రీలత,కిశోర పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి చేస్తున్న పనులు

**మన సాక్షి గొంతుక జనవరి 9 కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో** బస్వాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు అందరి సమక్షంలో. బసవన్న మందిరం నుండి చెరువు కట్టపై పెరిగిన ముళ్ళ పొదలు. పిచ్చి మొక్కలు. జెసిపి తోఅ తొలగించడం కార్యక్రమాన్ని బసవన్న దేవునికి పూజ నిర్వహించి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో. బస్వాపూర్ సర్పంచ్. వాగు మారే. రమణ సురేష్. మరియు. ఉప సర్పంచ్. బోర్కర్. అనిల్ కుమార్.. వార్డ్ సభ్యులు. శివాజీ పటేల్. కాలే వార్. మల్లుగొండ.. మొకేడ్.. సంగ్రం. మాజీ సర్పంచ్. రవి శంకర్ పటేల్. గ్రామ పెద్దలు. కింది దొడ్డి. బసవరాజ్ పటేల్.. శివరాజ్ దేశాయ్. ఆరే. రవికుమార్ పటేల్. సుంకరి. అనిల్. అలాందే. రాజు. బోర్కర్ భాస్కర్. షేక్. హైదర్. . యాదు గొండ. మేస్త్రీ నాగనాథ్. బోర్కర్. రాములు. అలాందే. బసవంతరావు పటేల్. తదితరులు పాల్గొన్నారు

నందుపల్లి గ్రామంలో ప్రతినెల 2వ

# శుక్రవారం గ్రామ సందర్శన



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 09:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కేంద్రంలోని నందిపల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశపగ నరసింహ మాట్లాడుతూ.. నందు పల్లి గ్రామపంచాయతీలో ప్రతినెల రెండవ శుక్రవారం రోజు గ్రామ సందర్శన అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో.. గ్రామ ప్రజల దగ్గరికి వెళ్లి ఇంటింటికి సమస్యలు అడిగి తెలుసుకోవడం వలన గ్రామ అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఇంట్లో నీళ్లు వస్తున్నాయా లేదా. మరియు డ్రైనేజీలు, కరెంటు సమస్యలు, మొదలగు వివిధ సమస్యలపై తెలుసుకోవడం జరుగుతుందని తెలియజేశారు అదే విధంగా ఉండాలని తెలియజేస్తూ.. పారిశుద్ధ కార్యక్రమం తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై అవగాహన అందిస్తామని గ్రామంలో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... గ్రామ ఉపసర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు సభ్యులు దేశపగ లింగీ సంతు, హసీన, రంగుల యాదమ్మ, కల్వకోల్ మహేందర్, దేశపగ రమేష్, ఆకన్ పల్లి శ్రావణి, కర్రె సునీత, పంచాయతీ కార్యదర్శి జానయ్య, పంచాయతీ ఉప కార్యదర్శి హేమలత, అంగన్వాడి టీచర్స్, స్కూల్ టీచర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది, మరియు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

# సింగరేణి ని భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.




**గోదావరిఖని పట్టణం. మన.సాక్షి. గొంతుక .**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సంస్థ నిర్వీర్యంగా మారింది.ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.సింగరేణి సంస్థ ను తమ జేబు సంస్థగా వాడుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆరోపించారు. శు క్రవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పని చేస్తున్న కార్మికులు అహర్నిశలు శ్రమించి కోట్ల రూపాయలు లాభాలు తీసుకువస్తే సంస్థ అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం సంస్థ నిధులను ఇష్టానుసారంగా వాడుకుంటూ సంస్థ దివాలా తీసే విధంగా తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. రాయల్టీ ల పేరుతో, డి.ఎం.ఎఫ్.టి, సి.ఎస్.ఆర్ పేరు తో కోట్ల రూపాయలు తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సంస్థ కు రావాల్సిన 47 వేల కోట్ల రూపాయల బకాయిలు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు సింగరేణి సొమ్ము ను దుబారా చేయలేదని, రాజకీయ జోక్యం ఇంతగా లేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగినప్పటి నుంచి సింగరేణి సంస్థ ను ముంచుతున్నారని ఆయన ఆరోపించారు. ఒక వైపు కొత్త గనులు రాక ఉన్న గనులు మూత పడె పరిస్థితి ఉందని, సంస్థ మనుగడ కోసం సిపిఐ మినహా మిగతా రాజకీయ పార్టీల కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి లో పెండింగ్ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇచ్చి నెలలు గడిచినా ఇంత వరకు పరిష్కారం చూపకుండా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీను, సంకె అశోక్, ఎస్ వెంకట్ రెడ్డి, సయ్యద్ సోహేల్, సిర్ర మల్లికార్జున్, పెర్క మహేందర్, ఎం ఎ గౌస్, కలవేణి రాజేష్, పర్లపెల్లి రామస్వామి, పొన్నాల వెంకటయ్య, విజయలక్ష్మి, దాసరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

**మన సాక్షి గొంతిక జనవరి 9 కామారెడ్డిజిల్లా జుక్కల్ నియోజకవర్గం** మద్నూర్ మండల కేంద్రంల.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హనుమంత్ యాదవ్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్నం చేయడం జరిగింది. మొన్న జరిగినటువంటి ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్.ప్రెసిడెంట్ కేటీఆర్ మా ప్రియతమ నేత రాహుల్ గాంధీ పై అలాగే రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు.చేసినందుకు కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్నం చేయడం. జరిగింది ఇక ముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే యూత్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తునం.



**మన సాక్షి గొంతుక జనవరి 9 కామారెడ్డి జుక్కల్ నియోజకవర్గం** గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు.జుక్కల్ మండల్ లోని నాగుల్ గావ్ ప్రాధమిక పాఠశాల నూతనంగా ఎన్నుకున్న గ్రామ సర్పంచ్ శ్రీమతి సునంద విజయ్ పటేల్ ఉప సర్పంచ్ అమృత్ గొండ పాఠశాల ఉపాధ్యాయులు అశోక్ సార్ ఘనంగా సన్మానం చేశారు. మాజీ సర్పంచ్ అనిల్. అశోక్ పటేల్. వీరేశం. నాగేశ్వరావు. గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు కోటగిరి బాలచంద్రశీ. చందు సార్. వినోదం మేడం. రమాకాంత్ సార్. రాహుల్ సార్. జెట్టి సంతోష్ సార్. పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు



**రామగుండం పట్టణం. మన.సాక్షి .గొంతుక** డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి– పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డిపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి సూచించారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మత్తు పదార్థాల వలన కలుగు అనర్థాల పై అవగాహన లో భాగంగా సే నో టూ డ్రగ్స్ అనే నినాదం తో గురువారం అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని టిటిఎస్ అంతర్గం రామాలయం గ్రౌండ్ లో అంతర్గం పోలీస్ ఆధ్వర్యంలో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ పై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలతో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, మూఢనమ్మకాలు, గంజాయి వంటి మత్తుపదార్థాల వలన కలుగు అనర్థాలపై పాటల రూపంలో నాటకాల రూపంలో స్కిట్ చేసి ప్రజలలో అవగాహన చైతన్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, అంతర్గం ఎస్ ఐ వెంకట్, 300 మంది మండలం ప్రజలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ వయస్సు పెంచవద్దు

## -ఉపాధ్యాయ సేవా సామజిక వేత్త కె. ఆనందరావు



**రామగుండం పట్టణం. మన.సాక్షి .గొంతుక** నిరుద్యోగ యువతకు ఆశానిపాతంవయస్సు పెంపు పై అనాసక్తిపెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు పెంపును వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సేవా సామాజి కార్యకర్తల కె.ఆనందరావు పలువురు యువకులతో కలిసి రామగుండం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ వయోభారం, స్వల్ప అనారోగ్య సమస్యలు,మానసిక ఒత్తిడి,క్షేత్రస్థాయి పర్యటనలు,ప్రయాణాలు,వేగవంతమైన సాంకేతిక పరిజ్ఞానం వంటి సమస్యలతో ఉద్యోగ విరమణ వయస్సు పెంపు పట్ల ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు ఆసక్తి కనబరచడం లేదు.ఉద్యోగ విరమణ అంతరం ఉద్యోగులకు ఇచ్చే ఆర్థిక ప్రయోజనాలు ఇవ్వలేక ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు ఆశనిపాత మైందన్నారు.గత ప్రభుత్వం 58 సం.నుండి 61 సం.లకు ఉద్యోగ విరమణ వయస్సు పెంపు వల్ల మూడు సంవత్సరాలు నియామకాలు అగాయి, ఇప్పు డు మరో మూడు సంవత్సరాలు పెంపు, నియామక ప్రక్రియను మరో ఆరుసంవత్సరాలు వెనక్కు వెళుతుంది.నిరుద్యోగులు మరో ఆరు సంవత్సరాలు ఎదురు చూడాలి. ఈ లోగా లక్షల మంది యువకులు ఉద్యోగ కనీస వయస్సును కోల్పోతారు.శాశ్వత నిరుద్యోగులవుతారన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ నెరవేర్దన్నారు.ఉద్యోగ విరమణ వయస్సు పెంపు ప్రతిపాదనలను విరమించి కోవాలని కోరారు.కొత్త తరానికి ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్నారు.అనంతరం డిప్యూటీ తహసీల్దారు బి.లక్ష్మీ కి వినతి పత్రం అందజేశారు.

# విశ్వ మానవుడు స్వామి వివేకానంద..

## ఏబీవీపీ విభాగ్ సంఘటన కార్యదర్శి రామకృష్ణ



**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిరియల్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మంచిర్యాల నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ఏబీవీపీ విభాగ్ సంఘటన కార్యదర్శి రామకృష్ణ గారు మాట్లాడుతూ వందల సంవత్సరాల విదేశీ దాడిలో అస్తిత్వం కోల్పోతున్న భారతీయ సంస్కృతిని మృత్యుముఖంలో వెళ్ళిపోతున్న తరుణంలో ఈ విశ్వానికి విశ్వబ్ గురువుగారు నేతృత్వం వహించగల సనాతన సంస్కృతిని మళ్లీ పునర్జీ చేసిన స్వామి వివేకానంద కేవలం భర్త జాతికే కాదు విశ్వ మానవులకు ప్రేరణ శాంతి మోక్షమార్గాన్ని చూపించిన విశ్వ మానవుడు ఈ యుగానికి సన్మార్గం చూపిన యుగపురుషుడని అన్నారు 1863 జనవరి 12న కలకత్తాలో భువనేశ్వరి దేవి విశ్వనాథ దత్త లకు జన్మించిన నరేంద్రుడు తదనంతరం రామకృష్ణ పరమహంస శిష్యరికంలో వివేకాన్ని సమపాధించి వివేకానందగా ప్రపంచం అన్నను పొందిన ఒక సన్యాసి కేవలం జీవించి ఉంది 39 సంవత్సరాలు అయినా అనేక మహత్కార్యం చేసి మానవునికి మానవునిలో ఉన్న మానవుని చూపించాడు భారతీయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భారతీయ సంస్కృతిలోని గొప్పతనాన్ని గురించి చైతన్య శంఖారావాన్ని పూరించి వేదాంత ప్రేరణ మోగించి విశ్వ ముందు ఈ విశ్వంకి విశ్వగురు భరతమాత అని ప్రపంచ 1893 విశ్వ మత సమ్మేళనంలో చాటిచెప్పిన భరతమాత ముద్దుబిడ్డ అని కొని ఆడారు, స్వామి వివేకానంద యువతకు నిరంతర ప్రేరణ కేంద్రం అని యువత వారి జీవిత చరిత్రను చదవాలని వారు చూపిన బాటలో నడవాలని అన్నారు, స్వామి వివేకానంద దరిద్ర నారాయణ దేవోభవ మూర్ఖదేవోభవ అని రోగులను పేదలను నారాయణంతో పోల్చూ వారిని సేవించాలన్నారు, స్వామి వివేకానంద ప్రసంగాలు భారత స్వాతంత్ర ఉద్యమానికి స్వాతంత్ర యోధులకు ప్రేరణ అందించాలని అలా ప్రేరణ పొందిన వారి లో జర్మనీ రేడియోలో భారతీయులారా మీరు మీ రక్తాన్ని ఇవ్వండి మీకు నేను స్వాతంత్రాన్ని ఇస్తానని చెప్పిన సుభాష్ చంద్రబోస్ కి స్ఫూర్తి దాత స్వామి వివేకానందా అని, అలాగే చికాగో సభలకు వెళ్లే ముందు స్వామీజీ బాలగంగాధర్ తిలక్ ఇంట్లో కొద్దిరోజులు పాటు ఉంటారు వారి ప్రేరణతోనే గణపతి శివాజీ ఉత్సవాలను స్వాతంత్ర ఉద్యమానికి ఒక సాధనాలుగా మలుచుటకు వారి ప్రేరణ కారణమంటారు తిలక్ గారు, అలాగే స్వతంత్ర పోరాటంలో నాకు ఆత్మవిశ్వాసం అందించిన వారు స్వామి వివేకానంద అని అన్నారు మహాత్మా గాంధీ, బెంగాల్ విభజన వ్యతిరేక ఉద్యమంలో పాల్గొనుటకు రవీంద్రనాథ్ ఠాగూర్ గారికి ప్రేరణ లభించింది స్వామి వివేకానంద వారి బోధనల నుండి అని అన్నారు. స్వామి వివేకానంద నాడు వందమంది ఉక్కు నరాలు ఇనుప కండరాలు వజ్ర సంకల్పతుల్యమైనటువంటి హృదయం కలిగినటువంటి 100 మంది యువకులను నాకిస్తే ఈ దేశాన్ని మళ్ళీ విశ్వ గురువుగా నిలుపుతానని యువతకు పిలుపునిచ్చారు కావున నేడు యువత తమ జీవితాలను సాధించడానికి ఈ దేశాన్ని విశ్వ గురువుగా నిలపడానికి స్వామి వివేకానంద ప్రేరణతో గత 78 సంవత్సరాలుగా దేశం కోసం పనిచేస్తున్నటువంటి జాతీయవాద విద్యార్థి సంస్థలైన ఏబీవీపీ ద్వారా ఈ దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ నెంబర్ మారం సందీప్,వ్యవస్థ ప్రముఖ్ చెట్టి శ్రీనివాస్,జిల్లా కన్వీనర్ అనిల్, నగర కార్యదర్శి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ నూతన ఎస్సై.. భూమేష్ ని గత ఎస్సై..రాజశేఖర్ లను ఘనంగా సన్మానించిన రామకృష్ణాపూర్ పోలీసులు.



**మన సాక్షి గొంతుక న్యూస్ రామకృష్ణపూర్ :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు తీసుకున్నా ఎస్సై ఎల్.భూమేష్ మరియు గతంలో ఇక్కడ ఎస్సై గా పని చేసిన జి. రాజశేఖర్ లకు మందమర్రి సీఐ.. శశిధర్ అధ్యక్షతన రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరు కలిసి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన భూమేష్ అభినందనలు తెలిపి, అదేవిధంగా గతంలో ఇక్కడ పనిచేసి రామగుండం సీసీఆర్బి విభాగానికి బదిలీ అయిన రాజశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు, ఎస్సై..రాజశేఖర్ ఇక్కడ పనిచేసినప్పుడు శాంతి -భద్రతలను కాపాడే విషయంలో ఎక్కడ కూడ రాజీ పడకుండా అంకితభావంతో విధులు నిర్వహించినాడనీ, పట్టణంలోనీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నాడని, సిబ్బందితో స్నేహపూర్వకంగా ఉంటూ అందరి మన్ననలు పొందడానీ గుర్తుచేసారు అదేవిధంగా నూతనశీగా ఎస్సై.. భూమేష్ కి స్వాగతం పలుకుతూ ఎల్లప్పుడూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, బాధితులకు సత్వర న్యాయం చేయాలనీ సూచించారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరు గతంలో చాలా బాగా విధులు నిర్వహించినారని, అదేవిధంగా నూతన ఎస్సై పర్యవేక్షణలో కూడ సిబ్బంది అందరు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలనీ అన్నారు.ఈ సందర్భంగా సీఐ ఇరువురు ఎస్సై లను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో సీఐ తో పాటుగా ఎస్సైలు.. భూమేష్, రాజశేఖర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు



# శ్రీ సరస్వతి శిశు మందిర్ లో సంక్రాంతి సంబరాలు..



**మన సాక్షి గొంతుక జనవరి 9.బూర్గంపహాడ్, పినపాక ప్రతినిధి.**బూర్గంపహాడ్ మండల విద్యాశాఖ అధికారి యదు సింహారాజు , భద్రాచలం జిల్లా పరిషత్ హైస్కూల్ రాజశ్రీనివాసరావు, ముఖ్య అతిధిగా విచ్చేసారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నందు జరిగిన ముగ్గుల పోటీల గురించి, స్కూల్ గురించి, అభినందించడం జరిగింది, ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ, నాలుగవ బహుమతులు ఇవ్వటం జరిగింది. ఇందులో పాల్గొన్న వారికి కూడా బహుమతులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు శ్రీ ముత్తవరపు రాజశేఖర్ , కార్యదర్శి పొదిలా పుల్లయ్య , సహా కార్యదర్శి ఓరుగంటి సురేష్ కుమార్ , భద్రాచలం మహిళా సేవ సమితి మాధవి, కోదుమూరి లక్ష్మి సునీత, గుంటుపల్లి స్వప్న,కళ్యాణి , ప్రదానా చార్యులు రెడ్డి నాగమల్లేశ్వరి , ఆచా ర్య బృందం, కమిటీ సభ్యులు విద్యార్థులు, హితేస్కులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# భారీ మెజార్టీతో గెలిచిన వార్డు సభ్యులను సన్మానించిన కేఎల్ఆర్

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 09:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో.. భారీ మెజార్టీతో గెలిచిన మైనార్టీ సోదరులు మహమ్మద్ రజియా బేగం, షఫీ జానీకి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అమీర్పేట్ గ్రామం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి...




**మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా :** ప్రతి ఒక్కరూ శారీరక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా అన్ని రంగాలలో ఆత్మస్థైర్యంతో రాణించవచ్చుని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం సి ఎం కప్ క్రీడలు 2025లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తాలో డి.సి.పి. ఎ. భాస్కర్, ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి, ఇతర అధికారులు, క్రీడాకారులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ క్రీడల సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సి ఎం కప్ 2025 2వ ఎడిషన్ క్రీడా పోటీలను జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతాయని, చేసే ప్రతి పనిలో ఏకాగ్రత పెరుగుతుందని, అన్ని రంగాలలో రాణించవచ్చని తెలిపారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి విద్యా సంస్థలు కొంత సమయం ఆటలు, క్రీడలకు కేటాయించాలని తెలిపారు. సి ఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా మహోత్సవం



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 09:)** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ మీర్పేట్ సర్కిల్ పరిధిలోని జిల్లెలగూడ డివిజన్‌లో అయ్యప్ప స్వామి ఇరుముడి పూజా మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి కృపతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలను ఒక్కటిగా కలిపి ధార్మిక విలువలను కాపాడుతాయని ఆయన తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ పూజా మహోత్సవంలో బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పెండ్యాల నరసింహ, బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి, రవి నాయక్, సిద్ధల శ్రీనివాస్, బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, వీరకర్ణ రెడ్డి, జిల్లా బీజేవైఎం నాయకులు రాఘవేందర్ ముదిరాజ్, మనీష్ ముదిరాజ్, జెడి పవన్, అయ్యప్ప మాలధారులు, స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### కాచారంలో ఘనంగా ప్రారంభమైన సంక్రాంతి

# క్రికెట్ టోర్నమెంట్





**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కాచారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం రోజున అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్ మద్ది మాధవరెడ్డి, ఉప సర్పంచ్ ఎండి. నజీర్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రధాన నిర్వాహకులు వట్టికోటి సతీష్ కుమార్ మరియు ఆడెపు ఉదయ్ కిరణ్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. టోర్నమెంట్ విజేతల కోసం మొదటి బహుమతిని మద్ది మాధవరెడ్డి (సర్పంచ్), రెండో బహుమతిని ఎండి. నజీర్ (ఉప సర్పంచ్), మూడో బహుమతిని నాళ్ల దయాకర్, నాలుగో బహుమతిని జిల్లా సునీత యాదగిరి అందజేయనున్నారు.

ఈ కార్యక్రమంలో ముడిగా రూపా సైదులు, గవిని పవన్ కుమార్, సైదమ్మ, కుంభం మల్లయ్య, ముడిగ సైదులు, చేగూరి కరుణాకర్, తవిటి కృష్ణ, తవిటి శంకరయ్య, ఆడెపు శంకర్, తవిటి నాగయ్య, తవిటి ఆంజనేయులు, నల్ల కృష్ణ, నల్ల నగేష్, నల్ల శంకర్, బొజ్జ మౌని సైదులు, తవిటి నాగేష్, ఏకాలపు శంకర్, పుట్టంగండి సర్పంచ్ రామా నాయక్ , పుట్టంగండి జట్టు కెప్టెన్ మూడవత్ మధు పాల్గొన్నారు.

# మహేశ్వరానికి మరిన్ని పరిశ్రమలు: సీఎం రేవంత్



**(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 09:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రావిర్యాలలో సుజన్ మెడికర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిపై కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ప్రసంశించారు. ఫ్యాబ్ సిటీ, ఫ్యూచర్ సిటీలో వచ్చే కంపెనీల కోసం కె ఎల్ ఆర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి ఇచ్చే సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరినట్లు సీఎం రేవంత్ తెలిపారు. పరిశ్రమలకు ప్రత్యేక పాలసీ తీసుకొచ్చే 3 ట్రిలియన్ డాలర్ల ఎకనామీని సృష్టిస్తామని ఇన్ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అంతకు ముందు సుజన్ మెడికర్ ప్రారంభోత్సవానికి వచ్చిన కేఎల్ఆర్ కు పట్నం మహేందర్ రెడ్డి కుటుంబసభ్యులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన వైద్య పరికరాలు అందేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలని సుజన్ కంపెనీ ప్రతినిధులను లక్ష్మారెడ్డి కోరారు. ప్రత్యేక పాలసీల ద్వారా ఉద్యోగ, ఉపాధి మార్గాలు పెంచాలని ఫ్యూచర్ సిటీ అధికార, ప్రతినిధులకు కిచ్చెన్న విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్రమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## తెలియజేసిన గిరి ముదిరాజ్



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 09:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ బడంగ్పేట్ కీ చెందిన గిరి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర పశువర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన శాఖ మంత్రి వాకాటి శ్రీహరి ముదిరాజ్ ని కలిసి తన నివాసంలో నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



## పోరాటం నుంచి పాలన వరకు మాదిగలచరిత్రాత్మక అడుగు

**మన సాక్షి గొంతుక జనవరి 9 కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం కేంద్రంలో** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) పిట్లం మండల కేంద్రము మార్కెట్ యార్డ్. మండల అధ్యక్షులు కె.మహిపాల్‌మాదిగ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మాదిగ గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ సన్మాన కార్యక్రమాం నిర్వించారు . ముఖ్య అతిథిగా .. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రూసేగం భూమయ్య మాదిగ మాట్లాడుతూ..పోరాటాల నుంచి పాలన వరకు.. మాదిగల చరిత్ర ఆత్మక అడుగులు వెయ్యాలి మాదిగ ఐక్యతకు నంది నూతన మాదిగ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్స్. గ్రామ స్వరాజస్థాపనలో మాదిగ బిడ్డలు కీలక పాత్ర పోషించాలని ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హైకోర్టు అడ్వకేట్ ఇమ్మానుయేలు సీనియర్ నాయకులు పామయ్య నియోజకవర్గ ఇన్చార్జ్ వెండి యాదవ రావు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కనుగొల్ల సాయిలు పెద్ద కొడప్గల్ మండల అధ్యక్షులు సర్వ గళ్ళ రవీందర్ మాదిగ మద్నూర్ మండల అధ్యక్షులు శంకర్ జుక్కల్ మండల అధ్యక్షులు మారుతి

## రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ముందస్తు సంక్రాతి సంబరాలు





**మన సాక్షి గొంతుక.. జనవరి 9.అశ్వాపురం మండలం, పినపాక ప్రతినిధి.అశ్వాపురం:..** మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంబరాలు అంబరంటాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో తోరణాలతో పల్లెటూరి వాతావరణానికి అనుగుణంగా అలంకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రమేష్ మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మలు అని మనలో ఐక్యతకు నాంది అని అన్నారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికి గొప్పనైన పండుగ అని చిన్నారులు, మహిళలు ముఖ్యంగా రైతులకు ఈ పండుగ చాలా విశిష్టమైన పండుగ అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి సంబరాలలో భాగమైనటువంటి భోగి పండ్లు భోగిమంటలు, గోదారంగనాధుల కళ్యాణము, పిండివంటలు మరియు రంగవల్లుల విశిష్టతను తెలిపారు. సంక్రాంతి పాటలపై విద్యార్థుల నృత్య ప్రదర్శన ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల కేరింతలతో, ఆనందోత్సాహాలతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది.



# సరస్వతి శిశు మందిర్ లో సంక్రాంతి వేడుకలు..

**పినపాక ప్రతినిధి, జనవరి 9 మన సాక్షి గొంతుక..** బూర్గంపాడు మండలంలోని సరస్వతీ శిశు మందిర్ లో శుక్రవారం సంక్రాంతి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు రాజ శ్రీనివాసరావు, సింహరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ముగ్గుల పోటీలు, పాఠశాల చేపడుతున్న సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయని అభినందించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, కార్యదర్శి పొదిలా పుల్లయ్య, సహా కార్యదర్శి ఓరుగంటి సురేష్ కుమార్, భద్రాచలం మహిళా సేవ సమితి మాధవి, కోదుమూరి లక్ష్మి సునీత , గుంటుపల్లి స్వప్న, కళ్యాణి, ప్రదానా చార్యులు రెడ్డి నాగమల్లేశ్వరి, ఆచార్య బృందం, కమిటీ సభ్యులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# 18న ఖమ్మంలో జరగబోయే సిపిఐ బహిరంగ సభ విజయవంతం చేయండి




**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 09:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ.,జనవరి 18న ఖమ్మంలో జరగబోయే సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల బహిరంగ సభ లో పాల్గొని జయప్రదం చేయండి పాలమాకుల జంగయ్య సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో ప్రచార జాతను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై పార్టీ ప్రచార జాతను జండా ఊపి ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18 ఖమ్మంలో జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాత మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ మండలాల్లో అన్ని గ్రామాలలో బస్తీలలో తిరిగి ప్రజలని కార్మికుల్ని చైతన్యం చేస్తూ ప్రచారం నిర్వహించాలని అన్నారు.భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు.జనవరి 18న జరిగే ఖమ్మం బహిరంగ సభలో పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మిక నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్ జిల్లా నాయకులు పల్నాటి యాదయ్య, మహేశ్వర మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్ కందుకూరు మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు, బ్రహ్మచారి రామచంద్రయ్య రమేష్ యాదగిరి శ్రీను రాణి మోహన్ తదితరులు పాల్గొన్నారు. బి దత్తు నాయక్ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి



### నర్సాపూర్ గురుకుల కళాశాల పక్కన డంపింగ్


# యార్డ్ ల మారిన ప్రాంతం

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి9. నర్సాపూర్** అల్లూరి సీతారామరాజు గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల పక్కన డంపింగ్ యార్డుల మారిన ప్రాంతం చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది నర్సాపూర్ పట్టణంలో అధికారులకు పారిశుధ్యం పై నిర్లక్ష్యం ఎందుకు కాలేజ్ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం ప్లాస్టిక్ కవర్ తో కలుషితం అవుతున్న కన్నెత్తి చూడని అధికారులు అదేవిధంగా ప్లాస్టిక్ తయారీ సంస్థలను పెంచి పోషిస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ తగ్గించాలంటూ ఇది ఒక మహమ్మారిలా వ్యాపించిందని దీనికి మొత్తానికి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కళాశాల చుట్టుపక్కల ప్రాంతం కలుషితమవుతున్న పట్టించుకునే నాయకులు ప్రజా ప్రతినిధులు నర్సాపూర్ నుండి మెదక్ వెళ్లే ప్రధాన రోడ్డు ప్లాస్టిక్ వనంగా మారిన స్పందించని కాలేజీ యజమాన్యం కాలేజీ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల రీత్యా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని విద్యార్థుల ఆవేదనను తెలిపారు

# మధిర ప్రజలను అంధకారంలోకి నెట్టాలని చూస్తున్న కమలరాజ్



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో 100 కోట్ల రూపాయలు మధిర మున్సిపాలిటీకి ఖర్చు చేస్తే మధిర లో ఇన్ని సమస్యలు ఎలా ఉన్నవి,చేసిన అరకొర పనులు కూడా కమిషన్ల కోసం కక్కుర్తి పడి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన ట్యాంక్ బండ్ శిదిలావస్థకు చేరింది. చెరువులో బోట్ షికారు చేయకుండా మూలాన పడేసింది మి పాలనలోనేమధిర పట్టణం అభివృద్ధి చెందకుండా మధిర ప్రజలను అంధకారంలోకి నెట్టాలని చూస్తున్న కమలరాజ్ గత పది సంవత్సరాలలో మధిర మున్సిపాలిటీని గ్రామపంచాయతీ కన్నా అధ్వానంగా తయారు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని మధిర పట్టణ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు మిరియావెంకట రమణ గుప్తా అన్నారు.మధిర మున్సిపాలిటీ లో పది సంవత్సరాలు అధికారంలో ఉండి మధిర పట్టణానికి బిఆర్ఎస్ పార్టి చేసింది ఏమీ లేదు.చేయని పనులను కూడా చేసాము అని చెప్పి బిల్లులు చేసుకున్న ఘనత బిఆర్ఎస్ పార్టీ ది అన్నారు.ట్యాంక్ బండ్ నిర్మాణానికి అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా ఉన్న చిరంజీవి తో మాట్లాడి తొమ్మిది కోట్ల రూపాయలు మంజూరు చేయించింది మల్లు భట్టి విక్రమార్క,మధిర పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కోసం ఆత్కూరు నుండి విజయవాడ రోడ్డు వరకు నిధులు మంజూరు చేసి ఏర్పాటు చేసింది మల్లు భట్టి విక్రమార్క,వంద పడకల ఆసుపత్రి ఆవశ్యకత గురించి అసెంబ్లీలో ప్రస్తావించి మధిర పట్టణానికి వంద పడకల హాస్పటల్ మంజూరు చేయించింది మల్లు భట్టి విక్రమార్క,మధిర పట్టణంలో స్టేడియం ఆవశ్యకత తెలుసుకొని మంజూరు చేయించి శంకుస్థాపన చేసింది మల్లు భట్టి విక్రమార్క,మధిరను విద్యా కేంద్రంగా మార్చాలని ఆలోచనతోనే అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల,రెగ్యులర్ పాలిటెక్నిక్ కళాశాల,ఐటిఐ లను తీసుకువచ్చింది మల్లు భట్టి విక్రమార్క,మధిర పట్టణ అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క చేసిన కృషి చాలా గణనీయమైనది రెండు సంవత్సరాలలో చేసిన ముఖ్యమైన పనులు ఇవి128 కోట్లతో 99 కి.మీ. పొడవైన సీవరేజ్ పైప్‌లైన్ నెట్‌వర్క్ మరియు నాలుగు సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు నిర్మించబడుతున్నాయి. ఇది 6,638 ఇళ్లకు సేవలు అందిస్తుంది.21 కోట్లతో నూతన కొత్త కోర్టు భవనం నిర్మించబడుతోంది.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులు జరుగుతున్నాయి.3 కోట్లతో నూతన మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించబడుతోంది.స్టేడియం నిర్మాణం జరుగుతోంది.అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మించబడింది.రెగ్యులర్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మించబడింది.ఐటిఐ కాలేజ్ తీసుకురావటం జరిగింది.పాత బస్టాండ్ స్థానంలో కొత్త బస్టాండ్ 12 కోట్లతో నిర్మాణం జరుగుతోంది.డిగ్రీ,జూనియర్ కళాశాలలకు కొత్త భవనాలు నిర్మించబడుతున్నాయి. ఇండస్ట్రియల్ పార్కు మధిర పట్టణాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి 45 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణం జరుగుతుంది.అండర్‌గ్రౌండ్ పవర్ కేబుల్ పథకం మధిర పట్టణంలో విద్యుత్ సరఫరాను అంతరాయం లేకుండా చేయడానికి అండర్‌గ్రౌండ్ పవర్ కేబుల్ పథకం కోసం 27.76 కోట్లు కేటాయించి శంకుస్థాపన చేసారు.స్థానిక శ్యాసన సభ్యుడు సహకరించనిదే ఇన్ని పనులు అవుతున్నాయా.నువ్వు సహకరించి చేసింది ఏమిటి.. అసెంబ్లీ లో భట్టి విక్రమార్క మధిర పట్టణ సమస్యలు ప్రస్తవించింది నీకు కనిపించలేదేమో మధిర ప్రజలకు తెలుసు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో వందల కోట్ల రూపాయలు పెట్టి చేసిన అభివృద్ధి ఎక్కడ? మధిర ప్రజలకు తెలియాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. వందల కోట్లతో మధిర అభివృద్ధి చేస్తే సైడ్ కాలువలు ఎందుకు నిర్మించలేదు,కొత్త రోడ్లు ఎందుకు వేయలేదు, అభివృద్ధి ఏమి జరిగింది అన్నది ప్రజలకు తెలుసు పద,100 కోట్ల రూపాయలు పెట్టి అభివృద్ధి చేసావో, డబ్బులు ని ఇంట్లో దాచుకున్నావో ప్రజలే చెబుతారు.మధిర పట్టణ ప్రజలు విద్యావంతులు, చైతన్యవంతులు మధిర పట్టణ అభివృద్ధి ఎవరితో సాధ్యమవుతుందో ఎవరిని ఎన్నుకోవాలో ప్రజలకు బాగా తెలుసు అందుకే నాలుగు సార్లు నిన్ను ఓడించి భట్టిని గెలిపించుకున్నారు.మధిర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు.రోడ్డు పక్కన వ్యాపార చేసుకుని జీవనం గడుపుతున్న విధి వ్యాపారస్తులను,చిరు వ్యాపారుల కుటుంబాలు వీధుల పాలు చేసింది నువ్వు కాదా? ఈరోజు మున్సిపాలిటీ ఎన్నికల కోసం భట్టి ఏమి చేయలేదని అబద్ధాలు మాట్లాడటానికి మీకు నోరు ఎలా వచ్చింది.జిల్లా పరిషత్ చైర్మన్ గా మధిర మండలానికి ఎన్ని నిధులు తెచ్చావు నువ్వు,జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్నా కేవలం మధిరకే పరిమితి అయి వార్డ్ సభ్యుని కంటే గోరంగా విఫలం అయ్యావు.నువ్వా మధిర అభివృద్ధి గురించి మాట్లాడేది, నువ్వా భట్టి విక్రమార్కని విమర్శించేది.నీ స్థాయి తెలుసుకొని మాట్లాడు కమలరాజ్ అని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పాటిబండ్ల సత్యంబాబు మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు కోరంపల్లి చంటి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ ఎస్సీ సెల్ నాయకులు మోదుగు బాబు డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,మాగం ప్రసాద్, షేక్ రబ్బానీ,మైలవరపు చక్రి, నాగబోయిన రామారావు, సువర్ణ కంటి రామకృష్ణ,పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్,కర్నాటి శ్రీను,గౌర్రాజు శ్రీనివాస్,గట్టి గుండె రవి మొదలగు వారు పాల్గొన్నారు.



### మధిర స్వేరోస్ ఆధ్వర్యంలో లావణ్య శివకృష్ణ

# దంపతులకు ఘన సన్మానం...

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ గ్రామంలో 9వ వార్డు నెంబర్ గా ఎన్నికైన లావణ్య శివకృష్ణ దంపతులు శివకృష్ణ గురుకుల పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేసి గురుకుల పాఠశాలలో విద్యా విధానంపై అవగాహన ఉండటంతో గురుకుల విద్యాలయాల అడ్మిషన్స్ నోటిఫికేషన్ రావడంతో అనేకమంది పేద విద్యార్థులు అప్లికేషన్ చేసుకునే విధానం తెలియక కొంతమంది విద్యార్థులు సీట్లు కోల్పోతున్నారని వారికి ఏ విధంగా అప్లై చేసుకోవాలనే దానిపైన అవగాహన కల్పిస్తూ పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో అప్లికేషన్ చేయడం జరుగుతుంది.బోనకల్లు మరియు పరిస ప్రాంతాల్లో అనేకమంది పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నారని గుర్తించి మధిర స్వేరోస్ నియోజకవర్గ కమిటీ వారు శుక్రవారం లావణ్య శివ దంపతులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మధిర స్వేరో నియోజకవర్గ అధ్యక్షులు సోమపొంగు శ్యామ్ సుందర్ స్వేరో,మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ స్వేరో,బోనకల్లు ఉప సర్పంచ్ బానోత్ కొండ, బానోత్ శ్రీనివాస రాథోడ్, తిరుమలాపురం సర్పంచ్ వీరబాబు స్వేరో, తిమ్మినేనిపాలెం 3వ వార్డ్ నెంబర్ మీరా సాహెబ్ స్వేరో, రవికుమార్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కలను సహకారం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి9 రుస్తుంపేట** గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకుడు రుస్తుంపేట ముద్దుబిడ్డ కృష్ణ ముదిరాజ్ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది పేదోడి సొంటి కలను సహకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది కాంగ్రెస్ పార్టీ పేదల పాలిట వారం అన్నారు రుస్తుంపేట గ్రామంలో మొదటి విడుదల 15 ఇళ్లను విజయవంతంగా పూర్తి చేసుకొని రెండో విడతలో మరికొన్ని ఇళ్లను తీసుకురావడం జరుగుతుందన్న యువ నాయకుడు కృష్ణ అన్నారు ప్రతి కుటుంబానికి ఇల్లు ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ప్రజా సేవాసక్తితో గ్రామంలో యువ నాయకునిగా ప్రజా సేవ చేస్తూనే పార్టీ బలోపితానికి నా వంతు కృషి ఎల్లవేళలా చేస్తానని చెప్పారు రుస్తుంపేట గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చందేల ప్రణాళికతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు ఇందిరమ్మ ఇళ్లతో కాంగ్రెస్ పార్టీ గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేక గుర్తింపును ప్రజల మన్ననలను పొందిన ఏకైక పార్టీ అని అభివర్ణించారు కాంగ్రెస్ పార్టీలో యువ నాయకునిగా సేవలందిస్తూ రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటానన్నారు ప్రజా సేవకుని ప్రజాక్షేత్రంలో అందుబాటులో ఉంటానని ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోవయ్య గుండం దుర్గాబాయి గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లుకి భూమిపూజ చేసిన కాకిఈశ్వర్ ముదిరాజ్



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 09:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో.. ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని కాకిశ్వర్ మాట్లాడుతూ.. నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని తెలియజేస్తూ పేదవాడి కళ నెరవేరాలంటే.. అది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం గ్రామపంచాయతీ ఒకటవ వార్డు మెంబర్ బేబీ మక్కాజి. గ్రామ పెద్దలు గదగుడి బిక్షపతి. గద గూటి శ్రీరాములు. గదగుటి మహేందర్. సోషల్ మీడియా వారియర్స్ నడికుడ రాకేష్. దిద్దల గణేష్. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గదగూటి లావణ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రభుత్వ పాఠశాలలో



**మన సాక్షి గొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్ (మేడిద రవీందర్ రెడ్డి)**కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రేపటి నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి పిల్లల చేత పతంగులను ఎగుర వేయించారు. ఉదయాన్నే రకరకాల రంగురంగుల దుస్తుల్లో అందంగా ముస్తా వచ్చిన బాలికలు తమకు కేటాయించిన స్థలంలో ముగ్గులు వేశారు. 11 జంటలుగా విభజించి పోటీలు నిర్వహించగా,మెడిద అద్విత రెడ్డి, తోట ఆరూహిలు ప్రథమ స్థానంలో, గాజలవేన మనూహ్య, కూస ప్రకృతి ద్వితీయ స్థానం, అనవేన వైష్ణవి, చీర రితిక తృతీయ స్థానాల్లో నిలిచారు. తోట ఆరాధ్య, మోత్కూర్ హిమస్వి, కూస హర్షిక, ముసుకు మనుశ్రీ, మంద రిషిత, కూస రితన్య, చీర రుతికలు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ సమయం చాలా విలువైందని, సంక్రాంతి సెలవుల్లో పిల్లలు సమయాన్ని వృధా చేయకుండా పూర్తయిన పాఠ్యాంశాలను ఏకాగ్రతతో చదవాలని సూచించారు. ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, తల్లిదండ్రులు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# సీఎం కప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై విస్తృత ప్రచారం చేయాలి జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి9** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తెలంగాణకు సంబంధించి స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా ముందుకు.పండుగ వాతావరణంలో సీఎం కప్ ర్యాలీ మెదక్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు నిర్వహణసి.యం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్, గ్రామీణ యువత పల్లె స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి కప్ (సి.యం కప్) టార్చ్ ర్యాలీని జిల్లా అదనపుకలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య,యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తో కలిసి టార్చ్‌ని వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు.సీఎం కప్ ర్యాలీ పటిష్టంగా నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ, సి.యం కప్ టార్చ్ ర్యాలీ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడమేనని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీఎం కప్ క్రీడా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు . ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తెలంగాణకు సంబంధించి స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా ముందుకు. పోతుందని గుర్తు చేశారు.పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వం తో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లు గా ఎదుగొచ్చని అన్నారు. సి.యం కప్ ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి సాధన చేసి, జిల్లా లోనే కాక జాతీయ, అంతర్జాతీయ వేదికలపై కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు, ఎన్.సి.సి క్యాడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ పోస్ట్ ఆఫీస్ సర్కిల్ నుండి ధ్యాన్చంద్ చౌరస్తా వరకు వరకు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్, వ్యాయామఉపాధ్యాయులు,క్రీడాకారులు క్రీడాభిమానులు, తదితరులు పాల్గొన్నారు .

# కుల్చారం కస్తూరిబా గాంధీ సంక్షేమ పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి9** కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు క్లీనింగ్ యాక్టివిటీ, ఇంకా మెరుగైన వసతులు అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుశుక్రవారం కుల్చారం మండలం కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి బాలికలకు అమలవుతున్న సౌకర్యాలు, విద్యా బోధన, పరిసాల పరిశుభ్రత, మెనూ, సంబంధిత వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమండల ప్రత్యేక అధికారులతో జిల్లాలో ఉన్న అన్ని కేజీబీవీల , సంక్షేమ పాఠశాలల్లో వసతి గృహాలు ప్రత్యేక పరిశీలనలు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారుప్రస్తుతం ఉన్న వసతులు, ఇంకా మెరుగైన వసతులు, కల్పన సంక్రాంతి సెలవు దినాల్లో క్లీనింగ్ యాక్టివిటీ అమలు చేస్తున్నట్లు వివరించారు.సంక్రాంతి సెలవు దినాల వారం రోజుల్లో మరలా వారు సెలవులు తర్వాత తిరిగి వచ్చేసరికి పరిశుభ్రత , ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ బాల,బాలికల చదువులకు ఎటువంటి అంతరాయం కలవకుండా వసతులు మెరుగుపరచడంలక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ తరగతి గదుల దగ్గర నుంచి, స్టోర్ రూమ్ , కిచెన్ షెడ్ వరకు, క్లీనింగ్‌చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.కే.జీ.బీ.వీలు , సంక్షేమ పాఠశాలలో వసతి గృహాలు పరిశు భ్రతలో భాగంగా బాలికలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంజిల్లావ్యాప్తంగా అన్ని కేజీ బీవీలు లతోపాటు అన్ని సంక్షేమ వసతి గృహాలలో క్లీనింగ్ యాక్టివిటీ అమలు ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణ కల్పించి వారి విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంవిశేష కృషి చేస్తున్నట్లు వివరించారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, కుల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి,సంబంధిత కస్తూరిబా గాంధీ విద్యాలయం ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు



# చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి9** మెదక్ జిల్లా పరిధిలో నిషేధించబడిన చైనా మంజను విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో భాగంగా,మెదక్ టౌన్‌లో చైనా మంజను విక్రయిస్తున్న గోపీ మధు అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది.అదేవిధంగా, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహ్మద్ అబేద్ మరియు స్వప్న అనే కిరాణా షాప్ యజమానులు చైనా మంజను విక్రయిస్తున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించగా, వారి వద్ద చైనా మంజ లభ్యమైంది. ఈ మేరకు వారి పై కేసులు నమోదు చేయడం జరిగింది.నిషేధిత చైనా మంజ విక్రయం ప్రజల ప్రాణాలకు ప్రమాదకరమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, నిషేధిత చైనా మంజ వాడకం వల్ల ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు తీవ్ర ప్రమాదం పొంచి ఉందని అన్నారు. చైనా మంజ విక్రయం, నిల్వ, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజలు ఎవరైనా చైనా మంజ విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఎన్ హెచ్ ఎం క్యాలెండర్ 2026 ఆవిష్కరణ చేసిన

# అదనపు కలెక్టర్ ఎన్ రవికుమార్



**మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):**ఎన్ హెచ్ ఎం హనుమకొండ జిల్లా యూనియన్ క్యాలెండర్ 2026 ను ఆవిష్కరణ చేసిన హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవికుమార్ నేషనల్ హెల్త్ మిషన్ లో గత 26 సంవత్సరాలుగా దాదాపు 17 వేల మంది ఉద్యోగులు వివిధ కేటగిరిలో రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్నారని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నడుస్తున్నటువంటి ఈ స్కీం ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకుండా గత ప్రభుత్వాలు తీవ్ర అన్యాయాన్ని చేశారని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఈ సందర్భంగా అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయం లో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తుల విష్ణుమూర్తి,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్,ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఈ సీ మెంబర్ కె గంగాధర్,వరంగల్ జిల్లా ఈసీ నెంబర్ ఏ విజయ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రేవతి హై స్కూల్ లో అంబరాన్నశీటిన

# సంక్రాంతి సంబరాలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో విద్యార్థులు శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు రంగవల్లులతో అందంగా ముగ్గులు వేసి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అదేవిధంగా భోగి పండుగకు ప్రతీకగా భోగి మంటలు వెలిగించి, పాలు పొంగించి సంప్రదాయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమాలతో పాఠశాలలు పండుగ వాతావరణంతో కళకళలాడాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంక్రాంతి ప్రాముఖ్యతను చాటుతూ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ విజయ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ పావని, ఇన్చార్జి అర్చన ఉన్నారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 9 మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట పట్టణ కేంద్రంలో నూతనంగా ఎన్నికైనటువంటి మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళరావు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగినది. మొదటగా చేగుంట లోని మక్కరాజి పేట రోడ్డు నుండి బస్టాండ్ వరకు, బస్టాండ్ నుండి మార్కెట్ కమిటీ భవనం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించినారు. అనంతరం మార్కెట్ కమిటీ భవనం దగ్గర ఏర్పాటు చేసిన వేదిక పైన ముఖ్య అతిథిగా విచ్చేసిన దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గా తాడెం వెంగళరావు, డైరెక్టర్లు కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు. తాడేం వెంగళరావు మొదటగా మార్కెట్ కమిటీ భవనం యొక్క ఇంటి పన్ను సుమారు ఒక్క లక్ష ఏనబై వేల రూపాయల చెక్కు మీద మొదటగా సంతకం చేసి చేగుంట గ్రామ సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్, పాలకవర్గానికి అందజేసినారు. తాడేం వెంగళరావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలందరూ ఇంటి పన్ను ఎప్పటికప్పుడు కట్టాలని అన్నారు. అప్పుడే గ్రామ అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళరావు మొదటగా గ్రామపంచాయతీ పన్ను చెల్లించడం చాలా సంతోషకరమని అన్నారు. అలాగే గ్రామంలోని ప్రతి ఒక్కరూ సకాలంలో ఇంటి పన్ను చెల్లించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, డైరెక్టర్లు కుర్మ లక్ష్మి, కాషాబోయిన శ్రీనివాస్, స్టాలిన్ నర్సింలు, బాల్ రెడ్డి, అన్నం ఆంజనేయులు, ఫకీర్ నాయక్, వినోద్, శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్ , రమేష్, తదితరులు. నవీన్ కుమార్, సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వార్డ్ మెంబర్ లు, అయిత పరంజ్యోతి, వివిధ మండలాల సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు అందరు పాల్గొన్నారు.

## ఘనంగా నిదానపురంలో ఇందిరమ్మ
# ఇల్లు గృహప్రవేశం



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో నిదానపురం గ్రామంలో షేక్ జానుసాహెబ్, అమీర్ బీ దంపుతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాన్ని ప్రారంభించిన నిదానపురం గ్రామ సర్పంచ్ వెంపటి రత్నకుమారి,ఉప సర్పంచ్ వేము దేవరాజు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చిరామయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పత్తేపురపు సంగయ్య, నిదానపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండా వీరారెడ్డి,గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాధా కృష్ణారెడ్డి,షేక్ జాకీర్ హుస్సేన్, వెంపటి రమేష్,అమరవాది సత్యనారాయణ రెడ్డి,వార్డ్ నెంబర్లు,బాధ పద్మ,బాధ శ్రీనివాసరెడ్డి,బాధ కోటిరెడ్డి, ఇర్మియ,షేక్ ఇమాంబి,గుండా లక్ష్మి తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో నోడల్ అధికారులు
## పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపిన
# అదనపు కలెక్టర్ నాగేష్



మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి9 మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ త్వరలో విడుదలవుతున్న నేపథ్యంలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.

శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. గత పంచాయతీ ఎన్నికల నిర్వహణ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు ఏ సమయంలోనైనా నోటిఫికేషన్ విడుదల అయ్యే అవకాశం ఉందని సంసిద్ధంగా ఉండాలన్నారు. నోటిఫికేషన్ విడుదలైన దగ్గర నుంచి విధులు కేటాయించిన నోడల్ అధికారులు బాధ్యతగా వారి విధులు నిర్వహించాలని సూచించారు. మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్స్ రోల్ కీలకమన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్స్ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పశుసంపద సమృద్ధిగా ఉంటేనే వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని వాటికి డాక్టర్ ఎం నాగ ప్రసాద్ అన్నారు. బచ్చన్నపేట మండలంలోని, లక్ష్మాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించడం జరిగినది. ఇట్టి శిబిరాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ నూకల కల్పన రాజిరెడ్డి మరియు విజయ పాల కేంద్రం చైర్మన్ సోమిరెడ్డి ప్రారంభించడం జరిగినది. ఇట్టి శిబిరానికి 55 పశువుల దాకా వాటికి డాక్టర్ ఎం నాగ ప్రసాద్ మరియు డాక్టర్ రామకృష్ణ ఇట్టి పశువులకు జబ్బు కోసం వ్యాధుల నిర్ధారణ చేసి చికిత్స చేయడం జరిగినది. ఈ శిబిరం ఉద్దేశించి డాక్టర్ నాగప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని మరియు లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సాటర్డే సెమను అందుబాటులో ఉన్నదని వీటిని వినియోగించుకోవడం ద్వారా 90 శాతం ఆడ దూడలు పుడతాయని పాడి రైతులు ఇట్టి సీమను ఉపయోగించుకోవాలని అదేవిధంగా పాడి పశువులకు విధిగా మినరల్ మిక్సర్ పచ్చగడ్డి విధిగా వాడాలని రైతులకు సూచించారు. ఇట్టి శిబిరానికి పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ ఏ జయపాల్ రెడ్డి, జేవివో ఎండి నదురుద్దీన్, ఎల్ ఎస్ ఏ ఎం శ్రీధర్,గోపాల మిత్రులుఈ రాజు, వై ఆంజనేయులు, మరియు పాడి రైతులు ఈ రాజేష్ ఖన్నా, బి నాగేష్, ఎస్ కొమురయ్య, శివరాత్రి సిద్ధులు ,పిడుగు సిద్ధులు, మొదలగు రైతులు పాల్గొని ఈ శిబిరమును విజయవంతం చేయడం జరిగినది.

# మధిర అభివృద్ధి చెందితేనే భవిష్యత్ తరాలకు మంచిది



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మున్సిపల్ కీలక నాయకుల ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన పనులు చెప్పుకుంటూ పోతే ఈ దేశంలో ఇంకో పార్టీ పుట్టేదే కాదు,మరో పార్టీకి భవిష్యత్తు ఉండేది కాదు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శు క్రవారం ఆయన మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి లో కాంగ్రెస్ కీలక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఇతర పార్టీలు రెండు మూడు దశాబ్దాల క్రితం చేసిన ఐదు లక్షల పనిని మైకు దొరికిన ప్రతిసారి చెప్పుకుంటూ పోతారు,కానీ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారంలో వెనుకంజలో ఉండటం మూలంగా ఇబ్బంది ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మధిర నగరానికి వచ్చిన రేషన్ కార్డులు,సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రతి నాయకుడు రోజు పదిమందికి వివరిస్తే చాలని సూచించారు. మధిర పట్టణం అభివృద్ధి చెందాలి క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంటేనే భవిష్యత్తు తరాలు బాగుపడతాయని ఆలోచించే వ్యక్తులను గెలిపించుకోవాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు. మధిర పట్టణానికి కాంగ్రెస్ చేయని పని అంటూ లేదు అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,అండర్ గ్రౌండ్ విద్యుత్తు,చెరువులను టూరిజం పార్కులుగా తీర్చిదిద్దడం,డిగ్రీ,ఇంటర్,హై స్కూల్ విద్యాసంస్థలకు సొంత భవనాలు,అగ్రికల్చర్ పాలిటెక్నిక్,జనరల్ పాలిటెక్నిక్,ఐటిఐ ని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ గా మార్చడం, బస్టాండ్, ట్రెజరీ, బ్యాంకులను తీసుకురావడం వంటి గొప్ప పనులు చేసాం ఇవి మున్సిపాలిటీలోని ఓటర్లకు వివరించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఒక మంచి ఇల్లు కట్టాలి అనుకున్నప్పుడు మొదట సిమెంటు,కంకర, ఇటుకలు ఎక్కడపడితే అక్కడ ఉంటాయి చిందరవందరగా కనిపిస్తుంది కానీ ఇల్లు పూర్తయిన తర్వాత అందంగా కనిపిస్తుంది అదే తరహాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అది పూర్తయితే నగరం సుందరంగా మారుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన చోట మట్టిని పూడ్చాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయిన తర్వాత మధిర నగరం మొత్తంగా కొత్త సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా టాయిలెట్లలోని మురుగునీరు బయటకు వెళ్తుంది,సీనరేజి ట్రీట్మెంట్ ప్లాంట్లలో ఆ మురుగునీటిని శుద్ధి చేసి బయటకు విడుదల చేస్తారు,వర్షం నీటిని ఏట్లోకి మళ్లించేందుకు ప్రత్యేకంగా డ్రైనేజీ వ్యవస్థ ఉంటుందని వివరించారు. మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. అభివృద్ధి పనులు జరిగితేనే మధిర పట్టణం అభివృద్ధి చెందుతుంది తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని వివరించారు



# అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం గ్రామ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని సర్పంచ్ కోడూరి స్వర్ణలత శివకుమార్ గౌడ్ అన్నారు కోన్నే గ్రామంలో శత చండీయాగ మహోత్స కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిఆశీస్సులుతీసుకొనిగ్రామస్తులందరూసుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. పూజారి హనుమంతరావు సిద్దు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల లక్ష్మణ్ గౌడ్, వార్డ్ నెంబర్ కుందారపు సునీత, గోపాల్ ,కందుకూరి లక్ష్మీ, ఎల్లయ్య, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాటూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ముందస్తు

# సంక్రాంతి సంబరాలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/మోటకొండూర్:** మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు సంక్రాంతి సెలవులకు ముందు రోజున విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు.విద్యార్థులు వేసిన రంగురంగుల రంగవల్లులు,సంక్రాంతి ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి.అబ్బాయిలు ఉల్లాసంగా పతంగులను ఎగురవేశారు.ముగ్గుల పోటీల విజేతలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.శ్రీకాంత్ రెడ్డి అందించారు.కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ సూదగాని బబిత,ఉపాధ్యాయులు లోకేష్ కుమార్,వెంకటేశ్వర్ రెడ్డి,నరేందర్, గోవర్ధన్,ఎన్.శ్రీదేవి,ఆర్.శ్రీదేవి, వరలక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో విద్యుత్ సమస్యల పై దృష్టి పెట్టాలి

# సర్పంచ్ పగడాల పున్నమ్మ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి తిరుమలగిరి సాగర్ మండలం** ఏడుకొండలు విద్యుత్ సి ఏం డి ఆదేశాను సారం గా ప్రజా బాటలో భాగంగా మండల కేంద్రంలో విద్యుత్ సమస్యలు ఎక్కడ కూడా తలేత్తకుండా సమస్యల పరిష్కరానికి కృషి చేయాలి అని ఏ ఈ కి వివరించారు ఈ సందర్భంగా తిరుమలగిరి సాగర్ ఏఈ సిహెచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో పర్యటించి స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు ఉప సర్పంచ్ ఇరిగి తిరుపతమ్మ శ్రీను వార్డ్ మెంబర్స్ ఈ పర్యటన లో భాగంగా అందరి సమక్షంలో ప్రతి మంగళవారం గురువారం శనివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో ఉన్నటువంటి రైతులు విరిగి పోయిన స్తంబాలు కానీ డి పి అర్స్ సమస్యలు గాని ఓవర్ లోడ్ లోవోల్టేజ్ ట్రాన్స్ఫర్మార్ ట్రాన్స్ఫర్మ్ సమస్యలు ఉన్న మా లైన్ మేన్స్ విద్యుత్ సిబంది కి దృష్టికి తీసకరావాలి అని అన్నారు అదేవిధంగా అన్ని వేళల అందుబాటులో ఉండి సేవలు అందిస్తాము అన్నారు మండల కేంద్రం లోని ఇప్పటికి కరెంటు మీటర్స్ లేని వారు ఎవరైనా ఉంటే వీలు అయినంత త్వరలో డిడి కట్టి మీటర్స్ కి అప్లై చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో లైన్మేన్ కొండల్ నాయక్ మహేందర్ విజయందర్ రెడ్డి లక్ష్మారెడ్డి స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీపీ ఎస్ మడుపల్లి హెచ్ డబ్ల్యూ నందు

# సంక్రాంతి సంబరాలు




**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**ఎంపీపీ ఎస్ మడుపల్లి హెచ్ డబ్ల్యు నందు ఘనంగా ఈరోజు ముగ్గుల పోటీలు సంక్రాంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు చురుకుగా కలిసి పతంగులను ఆకాశవిహారం చేయిస్తూ ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ ఈ పండుగ తెలుగువారి పండుగలలో అతి ముఖ్యమైన పండుగని ఈ వేడుకలు అంబరాన్నంటాయని కొనియాడుతూ తన బాల్యపు జ్ఞాపకాలను స్పృశించాయని తెలియజేశారు.పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రోత్సహిస్తూ అభినందించారు.

# ఐబీఎస్ హైదరాబాద్ లో ‘త్రిష్ణ 2ఖ26’ ఘన ప్రారంభం








**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**ఐసీఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ హైదరాబాద్ తమ వార్షిక మేనేజ్మెంట్, సాంస్కృతిక ఉత్సవమైన త్రిష్ణ 2026 ను పరిశ్రమల నాయకులు, విద్యావేత్తలు, స్పాన్సర్లు విద్యార్థుల విశిష్ట భాగస్వామ్యంతో ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బిఎన్ వై ప్రధాన స్పాన్సర్లుగా నిర్వహించగా, అభిరూపా కన్స్ట్రక్షన్స్ సహకారంతో, లివి కేఫ్ అండ్ కిచెన్ శక్తివంతంగా మద్దతు అందించింది.ఈ ప్రారంభోత్సవం ఆవిష్కరణ, లక్ష్యం ప్రభావాన్ని ప్రతిబింబిస్తూ, అనుభవాత్మక విద్య నాయకత్వ అభివృద్ధిపై నిబద్ధతను చాటింది. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు, సంస్థాధికారులు కార్పొరేట్ ప్రతినిధులు పాల్గొని, పరిశ్రమ, విద్యాసంస్థల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని హైలైట్ చేశారు“ది న్యూ లీడర్షిప్ కోడ్” అనే థీమ్తో రూపొందిన ఈ సంచిక, ఆధునిక నాయకత్వ విలువలను ప్రతిబింబిస్తుంది. కార్పొరేట్ ప్రతినిధులు విద్యార్థి నిర్వాహకుల ఉత్సాహం, వృత్తిపరమైన దృక్పథం సమర్థవంతమైన నిర్వహణను ప్రశంసించారు. కార్యక్రమాల ప్రణాళిక అమలు ఐబీఎస్ ఉన్న ఉన్నత ప్రమాణాలకు నిదర్శనమని వారు తెలిపారు. స్పాన్సర్లు, అధ్యాపకులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థుల సమిష్టి కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది. త్రిష్ణ 2026 మేనేజ్మెంట్ నైపుణ్యం, సాంస్కృతిక వ్యక్తీకరణ నాయకత్వ వికాసాన్ని కలిపిన ఉత్సాహభరిత వేదికగా నిలవనుంది.

# కటౌట్లకు ఉరి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జిల్లా** కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బారాస నాయకులు శుక్రవారం ఆందోళన నిర్వహించారు.గురువారం యూత్ కాంగ్రెస్ నేతలు మాజీ మంత్రి కేటీఆర్ కటౌట్ ను ఉరితీయడాన్ని ఖండిస్తూ రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి కటౌట్లను శుక్రవారం ఆర్టీసీ చౌరస్తాలో బారాస నాయకులు ఉరి తీసి,బాత్రూమ్ క్లీనర్ హార్పిక్ తో కడిగి మరీ నిరసన చేపట్టారు.సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏమయిందని,రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలను పక్కనబెట్టి ప్రతీ క్షణం కెసిఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని,ఇక నుండి ఆ మాటలను సహించేది లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకటి తిడితే మేము వంద మాటలు తిట్టడానికి సిద్ధం అన్నారు.ఈ కార్యక్రమంలో బారాస టౌన్ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్,బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి,జిల్లా యూత్ నాయకులు ఎండి.అన్వర్,తిప్పారపు విజయ్ ,ఎండీ జానీ,నల్ల వినోద్,నోముల శ్రవణ్ , చెన్నూరి వంశీ,కన్నారపు వంశీ,కర్రె అరుణ్,ఇరుగు సిద్ధులు,ప్రశాంత్ ,ఎండి. రిజ్వాన్,నర్ర నవీన్, కన్నెబోయిన నరేష్,ప్రసాద్ , ఎండి యాకుబ్,హంజాద్, యాకూబ్,దండు ఉపేందర్, ఈశ్వర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు అండగా

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్**చొప్పదండి నియోజకవర్గంలోని కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 83 లక్షల 12 వేల రూపాయలు మరియు విద్యుత్ శాఖ నుండి 29 లక్షల రూపాయలు కలిపి 38 మంది బాధితులకు మొత్తంగా ఒక కోటి పన్నెండు లక్షల పన్నెండు వేల రూపాయలు (1,12,12,000/-) నష్టపరిహారం అందించడమే కాకుండా ఐదు మహిళా స్వశక్తి సంఘాలకు ఇరవై ఐదు లక్షల రూపాయలు (25,00000/-) వడ్డీలేని రుణాలను మంజూరు చేయించి శుక్రవారం ఎస్సీ&ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా కలెక్టర్ “సత్యప్రసాద్“ కలిసి చెక్కులను బాధితులకు అందజేసిన చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం. ఈ కార్యక్రమంలో మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ దారం ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ కందరి ముత్యం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, రాంలింగ రెడ్డి, నూక పల్లి సర్పంచ్ చెవులమద్ది శ్రీనివాస్, అనిల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# పెద్దాపూర్ గ్రామం ఆదర్శ గ్రామంగా ఎంపిక

**మెదక్ జిల్లా ప్రతినిధి మనసాక్షి జనవరి9 మెదక్ జిల్లా** కలెక్టర్ మరియు ఆర్డీవో తూప్రాన్ ఆదేశాముల మేరకు మండలంలో ఆదర్శ గ్రామముగా పెద్ద పూర్ సెలెక్ట్ చేయడం జరిగినది కావున శుక్రవారం నాడు ఉదయం తహసీల్దార్ యెల్లుర్తి సమక్షంలో గ్రామ సభ నిర్వహించనైనది ఇట్టి గ్రామ సభలో తహసీల్దార్ మాట్లాడుతూ మీయొక్క గ్రామములో ఏవైనా భూసమస్యలు యున్న యెడల ధరఖాస్తు చేసుకొనగలరని సూచించడం జరిగినది అనంతరం స్కూల్ మరియు అంగడివాడి స్కూల్ విజిట్ చేయడం జరిగినది స్కూల్ లో మధ్యాహ్నం భోజనం సరిగా యున్నదా లేదా అని తెలుసుకొవడం జరిగినది మరియు పాఠశాలలో చదువుచున్న విద్యార్థుల అందరికి బర్త్ సర్టిఫికెట్ లేనివారు అందరు మీసేవ లో అర్జీచేసుకొనవలెను వెంటనే బర్త్ సర్టిఫికెట్ జారిచేయబడును గ్రామములో ఇంక ఏవైనా సమస్య యున్న మాదృష్టికి తీసుకరావలెను అని సూచించనైనది గ్రామమునకు ప్రతి శుక్రవారం రోజున రావడం జరుగుతుంది మరియు మండలములో గల 10 వ తరగతి విద్యార్థులు అందరు కులం ఆదాయం నివాసం ధ్రువ పత్రముల గురించి మీసేవలో అర్జీచేసుకొనవలెను వెంటనే ధ్రువపత్రములు జరిచేయబడును అని తెలియచేయనైనది,



## కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి

# చేయడం సులభం ఎస్సై షాహినా



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**మానవ అక్రమ రవాణాగురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సురక్షిత గ్రామాలను నిర్మించడం సాధ్యమేనని భరోసా కేంద్రం ఎస్సై షాహినా పిలుపునిచ్చారు.స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ భరోసా షీ టీంవారి ఆధ్వర్యంలో స్థానిక బోనకల్ లోని ఉన్నత పాఠశాల నందు సురక్షిత గ్రామ కార్యక్రమం ఏర్పాటు చేసినారు.ఈ సందర్భంగా ఎస్ఐ షాహినా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని, నివారించడానికి ఉమెన్ సేఫ్టీ వింగ్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం తో కలిసి 2018 నుంచి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మై ఛాయిసెస్ ఫౌండేషన్ ఆపరేషన్ రెడ్ అలర్ట్ ద్వారాఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు.అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత , భరోసా కేంద్రం కృష్ణవేణి,షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి శోభారాణి,ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.